# ప్రొ. జయశంకర్ తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

## వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం

## వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్

## రాష్ట్ర రైతాంగానికి వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు

తేది 01.08.2018 ( బుధవారం ఉదయం) వరకు

<u>బులెటిన్ నెం . XXIX /60/2018</u> <u>తేది: 27.07.2018</u>

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో కొన్ని చోట్ల తేలికపాటి వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 29-35 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 21-29 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి. హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ మరియు ఉత్తర తెలంగాణా జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసే సూచనలున్నాయి మరియు రాష్ట్రంలోని మిగత ప్రాంతాలలో వాతావరణం ప్రధానంగా పొడిగా ఉండవచ్చు. పగటి ఉష్ణోగ్రతలు 28-35 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 21-28 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

**వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు**

- మెదక్, సంగారెడ్డి, సిద్ధిపేట, **జనగాం** మరియు దక్షిణ తెలంగాణా జిల్లాలో నేలలో తేమశాతం తక్కువగా ఉన్నందున మరియు రాబోవు ఐదు రోజులలో అక్కడక్కడ తేలికపాటి వర్షపాత సూచనలు మాత్రమే ఉన్నందున
  - వర్షాధార పంటలలో అంతర సేద్యం చేసి తేమను సంరక్షించుకోవాలి.
  - నేలలో వేసే పైపాటు ఎరువులను వాయిదా వేసుకోవాలి.
  - పొడివాతావరణం ఉన్నందున రసంపీల్చే పురుగుల నివారణ చేరియలు చేపట్టాలి.
- నేలలో తేమ ఉన్న ప్రాంతాలలో ఆముదం, **కంది** మరియు ప్రొద్దుతిరుగుడు పంటలను విత్తుకోవాలి.
- రైతులు తెలంగాణ సోన (RNR 15048) మరియు ఇతర స్వల్ప కాలిక వరి రకాల విత్తనాన్ని నారుమడి పోసుకోవాలి.
- నేలలో సరైన మోతాదులో తేమ ఉన్న ప్రాంతాలలో తక్కువకాల పరిమితి గల మొక్కజొన్న రకాలను బోదెలు మరియు సాళ్ళ పద్దతిలో విత్తుకోవాలి.
- దోమపోటు ఉధృతి తగ్గించుటకు ప్రతి రెండు మీటర్లకు 20 సెం.మీ. కాలిబాటను వదులుకొని తూర్పు పడమర దిశలలో వరసలను ఉండే విధంగా వరినాట్లు వేసుకోవాలి.
- ప్రస్తత వాతావరణ పరిస్థితులు ప్రత్తిలో రసం పీల్చే పురుగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, మోనోక్రోటోఫాస్ మందును మరియు నీటిని 1:4 నిష్పత్తిలో కలిపి లేత కాండంపై మెత్తని బ్రష్ తో విత్తిన 30 రోజుల పైరుకు పూయవలెను.
- జోగులాంబ_గద్వాల్, వనపర్తి మరియు మహబూబ్ నగర్ జిల్లాలో జూన్ రెండవ పక్షంలో విత్తిన ఆముదం పంటపై దాసరి పురుగు ఆశించడం గమనించడమైనది. పురుగు ఉధృతిని గమనిస్తూ సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటించాలి.
  - పొలంలో ఎకరాకు 8-10 పక్షి స్థావరాలను అమర్చాలి.
  - దాసరి పురుగు మొదటి దశలో పరాన్న జీవులకు హాని చేయని వేపనూనె 5 మి.లీ. లీటరు నీటిలో కలిపి ఆకుల అడుగు భాగం బాగా తడిచేలా పిచికారి చేయాలి.

– పొలంలో దాసరి పురుగును ఆశించే మైక్రోప్లైటిస్ పరాన్న జీవి ఉనికిని గమనించాలి. పరాన్న జీవి ఆశించినచో ఏ విధమైన పురుగు మందులు పిచికారి చేయరాదు.

– పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు **1.5 గ్రా. ఎసిఫేట్ లేదా 1.5 గ్రా, థయోడికార్బ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**

**కూరగాయలు**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో రసం పీల్చే పురుగుల ఉధృతి పెరిగే సూచనలున్నాయి. నివారణకు ఫిప్రోనిల్ @ 2మి.లీ. లేదా థయోమిథాక్సిమ్ @ 0.3 గ్రా మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో టమాట, బెండ, వంగ పంటలలో ఆకుమచ్చ తెగులు సోకే సూచనలున్నాయి. నివారణకు, ప్రోపినేబ్ @ 2 గ్రా. మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- టమాట, వంగ మరియు మిరప నారుమళ్ళు పోసుకోవాలి.
- నీటి వసతి గల ప్రాంతాలలో బెండ, చిక్కుడు మరియు తీగజాతి కూరగాయలను విత్తుకోవాలి.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి) & అధిపతి

---

ప్రకటన ప్రధాన శాస్త్రవేత్త, వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్ ఫోన్. నెం 040-24016901

**PROFESSORJAYASHANKARTELANGANASTATEAGRICULTURALUNIVERSITY**

**Agro Climate Research Centre(ACRC),**

**Agricultural Research Institute, Rajendranagar, Hyderabad-30.**

**WEATHER BASED AGRO ADVISORIES FOR THE PERIOD ENDING 01.08.2018 (Till Wednesday morning)**

**BulletinNo.XXIX/60/2018** **Dt:27.07.2018**

During last three days light rains at few places over different parts of the State. The maximum and minimum temperatures ranged between 29-35$^{0}$C and 21-29$^{0}$C respectively. As per the forecast received from Meteorological Centre, Hyderabad, light rains at isolated places may occur in North Telangana and Bhadradri Kothagudem and Mahabubabad in Central Telangana districts and dry weather may prevail in remaining parts of the State during next five days. The maximum and minimum temperatures are likely to range between 28-35$^{0}$C and 21-28$^{0}$C, respectively.

## WEATHER BASED AGRO-ADVISORIES

- In view of the low soil moisture content and forecast of light rains at isolated places in the districts of Medak, Sangareddy, Siddipet, Jangaon and Southern Telangana Region farmers are advised to follow
  - Take up inter cultivation to conserve soil moisture in rainfed crops
  - Postpone the top dressing of fertilizers
  - In view of prevailing dry weather conditions take up control measures against sucking pests
- Take up sowing of Castor, Redgram and Sunflower wherever sufficient soil moisture available.
- Take up sowing of paddy nurseries of Telangana Sona (RNR 15048) and other short duration rice varieties.
- Wherever sufficient soil moisture is available take up sowing of Maize using short duration cultivars in ridge and furrow method.
- Apply Carbofuran 3 G @ 800 g /200sq.m. (2 Guntas) to rice nurseries one week before pulling nursery.
- Take up transplanting of rice in East West direction with 20 cm alley ways at 2 m interval to minimize the incidence of BPH during crop season.
- Prevailing weather conditions are congenial for the incidence of sucking pests in cotton. To prevent the pests, apply Monocrotophos and water in 1:4 ratio with a soft brush on tender part of the stem for 30 days old crop.
- The incidence of Castor Semilooper is noticed in crop sown during 2$^{nd}$ fortnight of June in Jogulamba_Gadwal, Wanaparthy and Mahabubnagar Districts. Monitor the spread of the pest and adopt the following IPM measures
  - Arrange bird perches @ 8-10 per acre
  - To control early instar larvae spray Neem oil @ 5 ml or BT @ 1 g per litre of water.
  - Observe for natural Parasitization of *Microplitus* in the field. If noticed, do not spray the chemical

– Under severe incidence of pests spray Acephate @ 1.5 g or Thiodicarb @ 1.5g per litre of water.

**Vegetables**

- Take-up nursery sowing of Tomato, Brinjal and Chillies.
- Take-up direct sowing of Gourds, Beans and Bhendi wherever irrigation facility is available.
- The prevailing weather conditions are congenial for incidence of sucking pests in vegetables. To control, spray Fipronil @ 2ml or Thiomethoxim @ 0.3g per litre of water.
- Prevailing weather conditions are favorable for development of leaf spot disease in Bhendi, Tomato, Brinjal. To Control, spray Propineb @ 2g per liter of water.

**Principal Scientist (Agro) & Head**
**Agro Climate Research Centre (ACRC)**
**PJTSAU,Rajendranagar,Hyd-30.**